సర్వేను గడువులోగా పూర్తి చేయాలి

మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 16 : రేషన్ కార్డుల సర్వేను గడువులోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్తా అధికారులకు సూచించారు. నాగారం మున్సిపాలిటీలో గురువారం మొదలైన రేషన్ కార్డుల వెరిఫికేషన్‌ను ఆదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ.. ఆహార భద్రత కార్డుల సర్వే పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో కమిషనర్ భాస్కర్‌రెడ్డి, మేనేజర్ చంద్రశేఖర్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

హైకోర్టు న్యాయమూర్తికి శుభాకాంక్షలు

కాప్రా,జనవరి 16 : తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులైన నందికొండ నర్సింగరావును పలువురు రజకసంఘాల నేతలు సికింద్రాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వారిలో రజక ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బర్లపాటి జయరాం, ఏపీ టూరిజం కార్పొరేషన్ ఎక్స్ డైరెక్టర్ జయన్న, సంపత్, కుమారస్వామి (ఏఎస్‌రావునగర్ బీఆర్ఎస్ నేత), శ్రీనివాస్, అరవింద్ ఉన్నారు.

నేడు రైతు దీక్ష

బండ్లగూడ, జనవరి 16 : రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో రైతులకు మద్దతుగా శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే రైతు దీక్షకు ప్రతి ఒక్కరూ తరలిరావాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు రావుల కోళ్ల నాగరాజు తెలిపారు. గురువారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడారు.

వైద్య సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి
- మేడ్చల్ సీహెచ్‌సీలో డయాలసిస్ కేంద్రం ప్రారంభం
- ప్రభుత్వ విప్ మహేందర్‌రెడ్డి, ఎంపీ ఈటలతో కలిసి పలు అభివృద్ధి పనులకు శ్రీకారం



మేడ్చల్ సీహెచ్‌సీలో డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, పాల్గొన్న డీఎంహెచ్ఓ రఘునాథస్వామి

మేడ్చల్, జనవరి 16 : పట్టణ పరిధిలోని పలు వార్డుల్లో చేపట్టిన చేపట్టిన అభివృద్ధి పనులను గురువారం ప్రభుత్వ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, ప్రారంభించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మర్రి దీపికా నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో సీసీ రోడ్లతో పాటు పలు అభివృద్ధి పనులకు వారు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, జంగ య్యయాదవ్, వివిధ పార్టీల నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

డయాలసిస్ కేంద్రం ప్రారంభం

మేడ్చల్ పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన డయాలసిస్ కేంద్రాన్ని ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రోగులు డయాలసిస్ సేవలను వినియోగించుకోవాలన్నారు. నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలందించాలని వైద్యులకు సూచించారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో రఘునాథస్వామి, మెడికల్ సూపరింటెండెంట్ గురుభార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకులకు ఎమ్మెల్యే పరామర్శ

మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి గురువారం పలువురు బీఆర్ఎస్ నాయకులను పరామర్శించారు. పార్టీ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి విష్ణుచారి తండ్రి ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి విష్ణుచారిని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అదే విధంగా బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దయానంద్ యాదవ్ తల్లి దశదిన కార్యక్రమానికి హాజరై శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు భాస్కర్‌యాదవ్, నాయకులు జగన్‌రెడ్డి, మహేశ్, నవీన్‌రెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దయానంద్‌యాదవ్ తల్లి చిత్రపటం నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



చర్లపల్లి పారిశ్రామికవాడలో మహిళలకు కుట్టుమిషన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, రోటరీక్లబ్ ప్రతినిధి, పారిశ్రామికవేత్త బాల్‌రాజుగౌడ్, కార్పొరేటర్లు

చర్లపల్లి, జనవరి 16 : మహిళలు అన్ని రంగాల్లో రాణించి అభివృద్ధి సాధించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. చర్లపల్లి డివిజన్ పారిశ్రామికవాడలో రోటరీ క్లబ్ ప్రతినిధి, పారిశ్రామికవేత్త బాల్‌రాజుగౌడ్‌తో కలిసి ఇరవై మంది మహిళలకు ఎమ్మెల్యే కుట్టుమిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రకటిస్తున్న సంక్షేమ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా పురోగతి సాధించాలన్నారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం హర్షణీయమన్నారు. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు స్వచ్ఛంధ సంస్థలు ముందుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పన్నాల దేవేందర్‌రెడ్డి, జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు,శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు నేమూరి మహేశ్‌గౌడ్, ఎంకిరాల నర్సింహ, శ్రీకాంత్‌రెడ్డి, బాల్‌రాజు, రవిగౌడ్ తోపాటు స్థానికులు, పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

వైకుంఠధామాల పరిశుభ్రతకు చర్యలు

పోచారం, జనవరి 16 : పోచారం మున్సిపాలిటీ పరిధిలోని వైకుంఠధామాల్లో పరిశుభ్రతకు చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ చైర్మన్ కొండల్‌రెడ్డి తెలిపారు. గురువారం పోచారంలోని వైకుంఠధామంలో జరుగుతున్న పరిశుభ్రత కార్యక్రమాలను ఆయన పరిశీలించారు. మున్సిపాలిటీ పరిధిలోని యంనంపేట్,అన్నోజిగూడ,నారపల్లి,లక్ష్మీనర్సింహ కాలనీల్లోని వైకుంఠ ధామాల్లో గడ్డి,చిన్న చిన్న మొక్కలు పెరిగి అపరిశుభ్రంగా తయారయ్యాయన్నారు. వీటన్నింటిని పరిశీలించి శుభ్రపర్చాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. విద్యుత్ , నీటి సరఫరా, రోడ్డు, చివరి యాత్రకు వచ్చే ప్రజలకు కూర్చోవడానికి సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

విద్యార్థులను భాగస్వాములను చేయాలి

కీసర, జనవరి 16 : ప్రపంచంలో సాంకేతిక విప్లవం కొనసాగుతుందని, ఇందులో విద్యార్థులను సారథులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత కళాశాలలపైనే ఉందని బాసిస్ అసిస్టెంట్ డైరెక్టర్ గిరీశ్‌కుమార్ తెలిపారు. కీసర మండలం చీర్యాల్‌లోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో నేషనల్ స్టార్టప్ డేలో భాగంగా 'ఉద్యమోత్సవ్-2025' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గిరీశ్‌కుమార్ మాట్లాడుతూ.. పెట్టుబడుదారులు విద్యార్థుల మధ్య వారిధిగా ఉండి అంకుర్ సంస్థల ఏర్పాటుకు కృషి చేయడం అభినందనీయమని అన్నారు. భవిష్యత్‌లో ఇంజినీరింగ్ విద్యార్థుల పాత్ర కీలకంగా మారే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ఐఐటీ హెచ్ డాక్టర్ మల్లారెడ్డి, డాక్టర్ సూర్యకుమార్, కళాశాల చైర్మన్ రవీందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ హరిశ్చందర్‌రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ ఉదయ్‌కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సాగర్, డాక్టర్ నీరజారాణి పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ సాకారమయ్యేలా ఉద్యమిద్దాం..

జవహర్‌నగర్, జనవరి 16: ముప్పై ఏండ్ల ఎస్సీ వర్గీకరణ పోరాటం సాకారమయ్యేలా సంఘటితంగా ఉద్యమిద్దామని కవి, గాయకుడు దరువు అంజన్న అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్ ప్రధాన చౌరస్తాలో బీసీ కళాకారులు, మేధావుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో లక్ష డప్పులు.. వెయ్యి గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ సర్పంచ్ శంకర్‌గౌడ్ సమక్షంలో జెండా ఊపి యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా దరువు అంజన్న మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ చివరి దశలో ఉందని, రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని అధికారికంగా అమలు చేయాలని కోరారు. ఫిబ్రవరి 7న నిర్వహించే మహా ప్రదర్శనకు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శివకుమార్, నాయకులు వెంకటేశ్, రామస్వామి, నగేశ్, ఆనంద్, విక్రమ్, యాదయ్య, మల్లేశ్, ప్రభాకర్, రమేశ్, శ్రీనివాస్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

నేడు పలు డిపోల్లో డయల్ యువర్ డీఎం

శామీర్‌పేట, జనవరి 16 : ఆర్టీసీ హకీంపేట డిపోలో శుక్రవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం జరుగుతుందని డిపో మేనేజర్ భవభూతి తెలిపారు. డిపో పరిధిలోని ప్రయాణికులు తమ సమస్యలను 9959226144 నంబర్‌కు ఫోన్ చేసి తెలుపాలని కోరారు.

కుషాయిగూడ డిపోలో..

కాప్రా : కుషాయిగూడ ఆర్టీసీ బస్ డిపోలో శుక్రవారం ఉదయం 11 నుంచి 12 గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమం ఉంటుందని డీఎం మహేశ్‌కుమార్ తెలిపారు. 9959226145 నంబర్‌కు డయల్ చేసి ప్రయాణికులు తమ సమస్యలు వివరించాలని పేర్కొన్నారు.

చెంగిచెర్ల డిపోలో

బోడుప్పల్ : ఆర్టీసీ చెంగిచెర్ల డిపో పరిధిలో శుక్రవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డీఎం కే కవిత తెలిపారు. ప్రయాణికులు రవాణా సమయంలో ఎదుర్కొంటున్న సమస్యలపై సలహాలు, సూచనలు తెలియజేసేందుకు మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4 గంటల వరకు 78930 88433 నంబర్‌కు ఫోన్ చేయాలని పేర్కొన్నారు.

డిపో పరిధిలోని అయా రూట్లలో ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సూచనలు స్వీకరిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

మైగ్రేన్‌తో బాధపడుతూ.. యువతి బలవన్మరణం

జవహర్‌నగర్, జనవరి 16: మైగ్రేన్‌తో బాధపడుతూ ఓ యువతి బలవన్మరణానికి పాల్పడిన సంఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి శ్రీరామ్‌నగర్‌లో జరిగింది. జవహర్‌నగర్ ఎస్‌హెచ్‌వో సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం... శ్రీరామ్‌నగర్‌లో రమావత్ విజయ, పిల్లలతో కలిసి నివసిస్తున్నది. ఆమె కూతురు వేణు హాసిని(17) మైగ్రేన్ తలనొప్పితో మూడు రోజులుగా మతిస్థిమితం లేకుండా ప్రవర్తిస్తున్నది. ఈ నెల 16న వేణు హాసిని చదువుకుంటానని తాత బాలూనాయక్‌తో చెప్పి గదిలోకి వెళ్లి గడియపెట్టుకుంది.అనంతరం ఆమెను పిలవడానికి తాత ఎంత ప్రయత్నించినా స్పందనలేకుండా పోవడంతో చుట్టుప్రక్కల వారి సాయంతో తలుపులు పగులగొట్టి చూడగా చీరతో ఫ్యాన్‌కు ఉరివేసుకుని కనిపించింది. వెంటనే కిందికి దించి ప్రైవేటు హాస్పిటల్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందింది. పోలీసులు కేసు దర్యాప్తు జరుపుతున్నారు.

చెట్ల మధ్య ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం

కీసర, జనవరి 16 : విద్యుత్ తీగలు ప్రమాదకరంగా మారినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కీసర మండల కేంద్రంలో విద్యుత్ స్తంభాలు చెట్ల మధ్యన ఉండటంతో సిబ్బంది ప్రతిసారి చెట్ల కొమ్మలను నరికి మరమ్మతులు చేసి చేతులు దులుపుకుంటున్నారనే ఆరోపణలున్నాయి. అనేకచోట్ల చెట్ల కొమ్మలు విద్యుత్ తీగలను ఆనుకుని ఉన్నాయి. ఈ విషయాన్ని విద్యుత్ అధికారులకు పలుమార్లు విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ షార్ట్ సర్క్యూట్ జరిగి చాలాసార్లు ప్రమాదం తప్పిందని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చెట్ల మధ్యన ఉన్న కరెంట్ స్తంభాన్ని తొలగించి భవిష్యత్‌లో ప్రమాదాలను నివారించాలని కీసర ప్రజలు కోరుతున్నారు.

కీసరలో చెట్ల మధ్య ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభం

గట్టుమైసమ్మ జాతరకు సకల ఏర్పాట్లు

ఘట్‌కేసర్, జనవరి 16 : ఘట్‌కేసర్ పట్టణంలోని శ్రీగట్టు మైసమ్మ తల్లి జాతరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ పావనీజంగయ్య యాదవ్ తెలిపారు. ఘట్‌కేసర్ కొండగట్టుపై వెలిసిన గట్టు మైసమ్మ తల్లి జాతర ఈ నెల 19న జరుగనున్నందున ఏర్పాట్లను చైర్‌పర్సన్ గురువారం సందర్శించి పరిశీలించారు. భక్తులకు ఏలాంటి ఇబ్బందులు జరుగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జాతీయ రహదారిపై ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ట్రాఫిక్ పోలీసులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆలయ ఈఓ భాగ్యలక్ష్మి, కౌన్సిలర్లు అంజనేయులుగౌడ్, మల్లేశ్, నాయకులు ముత్యాలుయాదవ్, రాధాకృష్ణ ముదిరాజ్, సంజీవరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

గట్టుమైసమ్మ దేవాలయం వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావనీజంగయ్య యాదవ్

రోడ్డుప్రమాదాల నివారణకు సహకరించాలి

శామీర్‌పేట, జనవరి 16 : రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ట్రాఫిక్ ఏసీపీ వెంకట్‌రెడ్డి అన్నారు. అలియాబాద్ చౌరస్తాలో ట్రాఫిక్‌కు అడ్డంకిగా మారిన కటౌట్‌లను గురువారం తొలగింపజేశారు. చౌరస్తాలో వాహనదారులకు అడ్డుగా, బస్టాప్ వద్ద ఇబ్బందిగా మారిన భారీ కటౌట్‌తో పాటు ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగిస్తున్న వాటిని తొలగించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ మా ట్లాడుతూ.. వాహనదారులంతా ట్రాఫిక్ రూల్స్ పాటించి ప్రమాదాలను నివారించాలన్నారు. కార్యక్రమంలో సీఐ హనుమంత్‌గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

అలియాబాద్ చౌరస్తాలో భారీ కటౌట్ తొలగింపును పరిశీలిస్తున్న ట్రాఫిక్ ఏసీపీ వెంకట్‌రెడ్డి, సీఐ హనుమంత్‌గౌడ్

ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలి

మేడ్చల్, జనవరి 16 : ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలని మేడ్చల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. మేడ్చల్ పారిశ్రామికవాడలో ఈనెల 5న జరిగిన రోడ్డు ప్రమాదంలో ఉప్పల్ వాసి బుల్లబ్బాయి, అతడి భార్య, కూతురు మృతిచెందారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న బుల్లబ్బాయి కుమారుడు సిద్దేశ్వర్‌కు శస్త్ర చికిత్స చేయాల్సి ఉన్నది. ఇన్స్పెక్టర్ సత్యనారాయణ ద్వారా ఈ విషయం తెలుసుకున్న మేడ్చల్ మున్సిపల్ 6వ వార్డు కౌన్సిలర్ రామన్నగారి మణికంఠ గౌడ్, రాజేందర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి ఆర్థిక సహాయం చేసి మానవత్వం చాటుకున్నారు. వారిని ఇన్స్పెక్టర్ సత్యనారాయణ అభినందించారు.

సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తా.. : కార్పొరేటర్

చర్లపల్లి, జనవరి 16 : డివిజన్‌లో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పేర్కొన్నారు. గురువారం రెడ్డికాలనీలో కాప్రా సర్కిల్ మేనేజర్ లోకేశ్‌కుమార్, వివిధ విభాగాల అధికారులతో కార్పొరేటర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలోని పార్కులను అభివృద్ధి చేశామని, వాటిని అందుబాటుల్లోకి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె తెలిపారు. సమావేశంలో డివిజన్ సూపర్‌వైజర్ నరేశ్, నాయకులు బాల్‌రెడ్డి, శ్రీకాంత్‌యాదవ్, ప్రభుగౌడ్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి తదితరులు

వృద్ధుడు అదృశ్యం

అదృశ్యమైన లక్ష్మయ్య(ఫైల్)

పీర్జాదిగూడ, జనవరి 16: మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో వృద్ధుడు అదృశ్యమయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... సూర్యాపేట జిల్లా అర్వపల్లి మండలం కాసర్లపాడు గ్రామానికి చెందిన జువ్వి లక్ష్మయ్య (65) భార్యతో కలిసి వారం రోజుల క్రితం మేడిపల్లి కమలానగర్‌లో నివాసం ఉంటున్న కూతురు ఇంటికి వచ్చారు. ఈనెల 13న మధ్యాహ్నం ఇంటి నుంచి బయటకెళ్లిన లక్ష్మయ్య తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు పరిసర ప్రాంతాల్లో వెతికినా ఫలితం లేకపోవడంతో గురువారం మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మేడ్చల్‌లో బాలిక..

మేడ్చల్, జనవరి 16 : బాలిక అదృశ్యమైన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం జరిగింది. ఎస్ఐ అశోక్ కథనం ప్రకారం... ఒరిస్సాకు చెందిన షాహెనాజ్ పర్వీన్(15) మూడు నెలలుగా మేడ్చల్ పారిశ్రామికవాడలో నివాసం ఉండే పెద్దమ్మ హర్జాన్ బేగం కుటుంబంతో కలిసి ఉంటున్నది. 10వ తరగతి పూర్తి చేసిన పర్వీన్ గత కొన్ని రోజులుగా ఇంటి వద్దే ఉంటుండగా బుధవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో బయటికి వెళ్లితిరిగి రాలేదు. పెద్దమ్మ అయిన హర్జాన్ బేగం డ్యూటీ నుంచి తిరిగి వచ్చే సరికి యువతి కనిపించక పోవడంతో పరిసర ప్రాంతాలను వెతికినా ఆచూకీ దొరకలేదు. దీంతో మేడ్చల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

శంషాబాద్ రూరల్, జనవరి 16 : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడం కోసమే క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహిస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్ తెలిపారు. గురువారం శంషాబాద్ మున్సిపాలిటీలోని గండిగూడ గ్రామంలో నిర్వహిస్తున్న సర్వేను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అందులో భాగంగా క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆర్డీవో వెంకట్‌రెడ్డి, తహసీల్దార్ రవీందర్‌దత్ పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో వ్యవసాయ భూములను గుర్తించాలి

- కలెక్టర్ గౌతమ్‌కుమార్

కీసర తహసీల్దార్ కార్యాలయంలో అధికారులకు కంప్యూటర్ ద్వారా సూచనలు చేస్తున్న మేడ్చల్ కలెక్టర్ గౌతమ్‌కుమార్

కీసర,జనవరి 16 : క్షేత్రస్థాయిలో పర్యటించి వ్యవసాయ, వ్యవసాయేతర భూములను గుర్తించి వివరాలను నమోదు చేయించాలని కీసర తహసీల్దార్‌ను మేడ్చల్ కలెక్టర్ గౌతమ్‌కుమార్ ఆదేశించారు. గురువారం కీసర తహసీల్దార్ కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాల్లో సర్వేనెంబర్ల ఆధారంగా వ్యవసాయ, వ్యవసాయేతర భూములను గుర్తించే పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జీపీఆర్ మ్యాప్ ద్వారా భూములను పరిశీలిస్తూ వ్యవసాయ యోగ్యమైనదా? కాదా? అని అధికారులు ఖచ్చితంగా గుర్తించాలన్నారు. గ్రామాల వారీగా సమగ్ర నివేదికలను తయారు చేసి డాటా ఎంట్రీ చేయించాలని ఆదేశించారు. అవసరమైన చోట సర్వేయర్ల ద్వారా సమాచారం సేకరించి లేఅవుట్లు, నాలాగా మార్చిన భూములు, ఇండస్ట్రీయలకు సంబంధించిన వివరాలను జాగ్రత్తగా సేకరించాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులకు సూచించారు. అనంతరం కలెక్టర్ మ్యాప్ ద్వారా చీర్యాల్, గోధుమకుంట గ్రామాల సర్వే నెంబర్ల ద్వారా పరిశీలించి అవసరమైన సలహాలు, సూచనలను చేశారు. కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, తహసీల్దార్ అశోక్‌కుమార్, ఆర్ఐలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు అండగా ఉంటాం..

మల్కాజిగిరి, జనవరి 16: పేద కుటుంబాలకు అండగా ఉంటామని మల్కాజిగిరి ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ అన్నారు. గురువారం పోలీస్‌స్టేషన్‌లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్న యాదమ్మ భర్త ఆంజనేయులు ఇటీవల విద్యుత్ షాక్‌తో మరణించాడు. దాంతో పోలీస్ సిబ్బంది యాదమ్మకు రూ.1.06 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

సీపీఐ శత వసంత వేడుకలను ఘనంగా నిర్వహిద్దాం..

జవహర్‌నగర్,జనవరి 16: సీపీఐ శత వసంత వేడుకలను ఘనంగా నిర్వహిద్దామని, పార్టీని మరింత బలోపేతం చేద్దామని సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి ఉమామహేశ్ పిలుపునిచ్చారు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో సీపీఐ ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మ హేశ్ మాట్లాడుతూ.. ఈనెల 19న నిర్వహిస్తున్న శత వసంతాల బహిరంగ సభను పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని కోరారు. పేదల పక్షాన సీపీఐ ఎల్లప్పుడూ పోరాడుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తోటపల్లి శంకర్, నాయకులు కృష్ణ యాదవ్, నర్సింహులు, స్వరూప, రాజేశ్వరి, మహేశ్, లక్ష్మణ్, అజిత్, ఎల్లయ్య, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం చేస్తున్న సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి ఉమామహేశ్, నాయకులు

వరద కాలువ నిర్మాణ పనుల పరిశీలన

మియాపూర్ , జనవరి 16 : హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట రోడ్డు హోలిస్టిక్ దవాఖాన సమీపంలో చేపడుతున్న వరద కాలువ నిర్మాణ పనులను కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్‌రావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముంపు ముప్పుకు శాశ్వత పరిష్కారంగా వీటిని నిర్మిస్తున్నామన్నారు. ట్రాఫిక్ రద్దీ అధికం నేపథ్యంలో పనులను వేగంగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని కార్పొరేటర్ సూచించారు. పనులు పూర్తయ్యే వరకు వాహనదారులు సైతం తమ తోడ్పాటును అందించాలని కోరారు. ఏఈ రాజీవ్, మహదేవ్,సుబ్బారావు పాల్గొన్నారు.

అనారోగ్యంతో యాచకురాలు మృతి

జవహర్‌నగర్, జనవరి 16: యాప్రాల్‌లో గురువారం అనారోగ్యంతో యాచకురాలు మృతిచెందింది. వివరాలు ఇలా ఉన్నాయి.. యాప్రాల్ ప్రాంతంలో వృద్ధురాలైన చెన్నమ్మ (65) బిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్నది. కాగా ఆమెకు అదే ప్రాంతంలో నివసిస్తూ ఇళ్లల్లో పనిచేసే బక్కమ్మతో పరిచయం ఏర్పడింది. బక్కమ్మ కిరాయి ఇంట్లోనే ఇద్దరూ కలిసి ఉండేవారు. చెన్నమ్మ తాగుడుకు బానిస కావడంతో బక్కమ్మ మందలించగా ఇంట్లోంచి వెళ్లిపోయింది. ఈనెల 10న పనులు ముగించుకొని ఇంటికి వస్తున్న బక్కమ్మకు యాప్రాల్‌లో అచేతన స్థితిలో చెన్నమ్మ కనిపించడంతో తన ఇంటికి తీసుకెళ్లింది. ఈనెల 13న బక్కమ్మ బయటకు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చేలోగా చెన్నమ్మ స్పృహ లేకుండా పడి కనిపించింది. వెంటనే 108కు ఫోన్ చేయగా సిబ్బంది చేరుకుని పరిశీలించారు. అప్పటికే చెన్నమ్మ మృతి చెందినట్లు తెలిపారు. బక్కమ్మ జవ హర్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విధి నిర్వహణలో నిబద్ధత కలిగి ఉండాలి

ఘట్‌కేసర్, జనవరి 16 : ప్రతి ఉద్యోగి విధి నిర్వహణలో నిబద్ధత కలిగి ఉండాలని ఘట్‌కేసర్ ఇన్స్పెక్టర్ పి పరశురాం తెలిపారు. ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్సైలు ఇంద్రారెడ్డి, మహేందర్ ఎస్సైలుగా పదోన్నతి పొంది శిక్షణ పూర్తి చేసుకుని పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన సందర్భంగా వారిని శాలువాలు, పూల మొక్కలతో ఇన్స్